# రిజర్వేషన్లు

**– డా॥ బాలగోపాల్**

*('రిజర్వేషన్లు' అనే అంశంపై ఏ.పి.టి.యఫ్. 14వ విద్యా మహాసభల సందర్భంగా జరిగిన 'విద్యా సదస్సు'లో డా॥ బాలగోపాల్ యిచ్చిన ప్రసంగ పాఠం)*

రిజర్వేషన్ల మీద ఆందోళనలు తీవ్రంగా జరిగి ప్రస్తుతం చల్లబడ్డాయి. దీని మీద సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నది. వాదోపవాదాలు జరుగుతున్నాయి. రంగనాధ్ మిశ్రా గారు త్వరలో పదవీ విరమణ చేయబోతున్నారు. వాదోపవాదాలు పూర్తయిన తర్వాత ఆయనే తీర్పుకూడా యిస్తారని తెలుస్తున్నది. అయితే ఆయన తీర్పు యివ్వకపోతేనే బాగుంటుంది. ఎందుకంటే ఆయన అభిప్రాయాలు ప్రమాదకరమైనవి. ఢిల్లీలో ఒక మహిళా సదస్సులో మాట్లాడుతూ భగవంతుడే మనుషులను అసమానులుగా పుట్టించినప్పుడు దాన్ని బాగుచేయటానికి మనం ఎవరం? అని ప్రశ్నించారు. కనుక అటువంటి వ్యక్తిచేతనే తీర్పుచెప్పించదలచారు.

రిజర్వేషన్ల ఆందోళనలు తగ్గిపోవటానికి రాజకీయాలకు సంబంధం వుంది. అయోధ్య వివాదం, రామాలయ నిర్మాణం, రిజర్వేషన్ల సమస్యలను ముందుకు తెచ్చారు. వి.పి.సింగ్ దిగిపోవటంతోనే ఆందోళనలు ఆగాయి.

ఈ సమయంలో ఉపాధ్యాయులుగా, విద్యావంతులుగా మన బాధ్యత ఏమిటి? ఈ విషయాలను సీరియస్‌గా ఆలోచించాలి. ఈ ఆందోళనలు భవిష్యత్‌లో మరల మరల ఏ రూపంలోనైనా రావచ్చు. దేశంలో అప్రజాస్వామిక ధోరణులు పెరుగుతున్నాయి. ఒక రకమైన ఫాసిజం పెరుగుతున్నది. ఇది ఫలానా రూపంలోనే వస్తుందని చెప్పలేం. హిట్లర్ నియంతృత్వానికి ఆర్యజాతి సిద్ధాంతం ఎలా పునాదిగా వుందో భారతదేశంలో పెరిగే నియంతృత్వ పోకడలకు అగ్రకుల ఆధిపత్యం ఒక సామాజిక పునాదిగా కాగలదని చెప్పవచ్చు.

కొత్త ఉద్యోగాలు లేవు, ఖాళీ అయిన ఉద్యోగాలను భర్తీచేయరు. భర్తీ చేయటానికి డబ్బులులేవు. రిజర్వేషన్లు నిరుద్యోగసమస్యకు కారణమూగాదు, పరిష్కారమూగాదు. ఈ రెండూ కూడా పొంతనలేని విషయాలు. ఏమాత్రం సంబంధంలేని విషయాలు. సమాజంలో అనేక సామాజిక శక్తులు పనిచేస్తున్నాయి. వానిలో కుల వివక్షత ఒకటి. రిజర్వేషన్ల సమస్యను ఆ నేపథ్యంలో పరిశీలించాలి. సమగ్రంగా సంపూర్ణంగా ఉద్యోగాలు కల్పించే ఆర్థిక వ్యవస్థ రావాలి.

అనాదిగా వస్తున్న కుల వ్యవస్థ గురించి లోతుగా చెప్పనవసరంలేదు. హైందవమతం అంటే–కర్మ, వర్ణధర్మం కలిగి వుండటమే. ఇవే హైందవమతానికి కేంద్రకమైనవి. మిగిలినవన్నీ ఐచ్ఛికం. గుడికి వెళ్లటం, అభిషేకాలు చేయించటం, పూజలు చేయటం, తద్దినాలు పెట్టడం యివన్నీ ఐచ్ఛికం. కర్మ సిద్ధాంతమును అంగీకరించి, వర్ణధర్మమును పాటిస్తే హిందువులే. ఆర్.ఎస్.ఎస్.వారుకూడా ముఖ్యంగా యిదే చెప్తారు.

శతాబ్దాల తరబడి మనుషులను జన్మతః అసమానులుగా వర్గీకరించింది హిందూమతమే. అన్ని మతాలలోకూడా ప్రధానంగా వెనుకబాటు తనము వుంది. అయితే ఎటువంటి కనీస ప్రజాస్వామిక లక్షణాలుకూడాలేనిది హిందూ మతమే. సూత్రాలను వర్ణధర్మాలను భగవంతుని చేతనే చెప్పించారు. ప్రతి ఒక్కడు చేయవలసిన పనిని అది ఉన్నతమైనదిగానీ, హీనమైనదిగానీ, అన్నీకూడా భగవద్గీతలో ఆ నారాయణుడిచేతనే చెప్పించారు. కష్టపడి సంపాదించేవారు, పంట పండించేవారంతా శూద్రులు. వీరు సుఖంగా వుండటానికి వీలులేదు. సామాజికంగా ఉన్నతంగా వుండటానికి వీలులేదు. సోమరుల్లాగా గడిపేవాళ్లకు అన్ని హక్కులుంటాయి. అన్ని సుఖాలు పొందుతారు. హైందవ ధర్మంయొక్క ముఖ్యలక్షణం యిదే.

"అయితే యివన్నీగూడా ఏనాటివోగదా. ఇప్పుడేమీ లేవుగదా" అని కొందరంటారు. చట్టపరంగా రాజ్యాంగంలో ఆర్టికల్ 14, 15, 16, 17 లలో కుల వివక్షతకు వ్యతిరేకంగా అంశాలను పొందుపరచటం జరిగింది. శతాబ్దాలతరబడి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా కొనసాగిన ఆందోళనల ఫలితంగానే చట్టంలో వీటిని పొందుపరచటం జరిగింది. రాజ్యాంగ రచనా సంఘ అధ్యక్షుడిగా డా॥ అంబేద్కర్ వలననే చట్టపరంగా కులవ్యవస్థను నిషేధించటం జరిగింది. అయితే పూర్తిగా సామాజిక నిషేధం జరగలేదు. అది అసంపూర్తిగానే వుంది. ఆ సందర్భంగానే రిజర్వేషన్లను సమర్థించాలి. వ్యవస్థ మార్పుకోసం సాగే పోరాటంలో భాగంగానే కుల వ్యతిరేక పోరాటం సాగాలి. తిండికోసం, పనికోసం, సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయంకోసం సాగే పోరాటంలో భాగంగా కులాధిపత్య వ్యతిరేక పోరాటం సాగాలి. ఆ నేపథ్యంలో దీనిని అర్థం చేసుకోవాలి.

మనలో చాలా మంది కులం పేరుతో రెచ్చిపోతుంటాం. ఉద్రేకాలకు, ఉద్వేగాలకు లోనవుతూ ఉంటాం. మనలో చాలామందికి కులం లేదని అనుకుంటాం. కానీ అందరికీ కులం ఉంది. దాన్ని చూడటానకి నిరాకరించకూడదు. అలాచేస్తే అది కపటత్వం అవుతుంది. మనం కులం అనే దెయ్యాన్ని చూడాలి, తరిమివేయటానికి ప్రయత్నించాలి.

అగ్రకులాల వారు ముఖ్యంగా బ్రాహ్మణులు ఉద్యోగ, విద్యారంగాలలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్నారు. గతంలో కొంతమంది శూద్రులు కూడా రాజులయ్యారు. పరిపాలకులు అయిన తర్వాత బ్రాహ్మణులకు డబ్బు పెట్టి క్షత్రియులయ్యారు, గుర్తింపు పొందారు. కాపు, కమ్మ, రెడ్డి మొదలియాకులు మొదలగు కులాలవారు ఆందోళనలు, ఉద్యమాలు నిర్వహించి విద్యా ఉద్యోగ రంగాలలో ముదుకెళ్ళారు. వారు బ్రాహ్మణులకు వ్యతిరేకంగా పోరాడారు. జస్టిస్ పార్టీ పెట్టారు. ఆనాటి బ్రిటీష్‌వాళ్ళమీద, ప్రభుత్వం మీద ఒత్తిడితెచ్చి తమ స్థాయిని, స్థానాన్ని పెంచుకున్నారు. అయితే ఈరోజు వారే అదే వాదనలు తెచ్చి వెనుకబడిన కులాలవారికి ప్రతిభ లేదంటున్నారు. యస్.సి., యస్.టిలు మిగిలిన వెనుకబడిన తరగతులకు చెందిన కులాలను కలుపుకుని ఆందోళనలు సాగించాలి.

ఆంధ్రప్రదేశ్‌లోగల 236మంది ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లు కేవలం ఒక్కరు మాత్రమే బి.సి 154మండి బ్రాహ్మణులు. మిగతావారు కమ్మ, కాపు, రెడ్డి మొదలియారు మొదలగువారు ఉన్నారు. వాళ్ళకు ఉన్న 'మనవాడు' అనే భావం రిజర్వేషన్లకంటే బలమైనది, శక్తివంతమైనది. అది ప్రత్యేకంగా రాసివ్వక్కర్లేదు. చెన్నారెడ్డి, జనార్ధనరెడ్డి కేబినేట్లలో సగంకంటే ఎక్కువమంది రెడ్లు ఉన్నారు. రామారావు మంత్రివర్గంలో సగంకంటే ఎక్కువ మంది కమ్మవాళ్ళున్నారు. ఇలా యివ్వాలని ప్రభుత్వ ఉత్తర్వుగానీ, లిఖిత రిజర్వేషన్లుగానీ లేకపోయినప్పటికిని వారు ఆ అవకాశం పొందుతూనే ఉంటారు. వెనుకబడినవారికి ఈ అవకాశం లేదుగనుక రిజర్వేషన్లు కావాలి.

వెనుకబడిన కులాల వారికి భారత రాజ్యాంగంలో అన్యాయం జరిగింది. ప్రజాతంత్ర ఉద్యమాలు, కమ్యూనిస్టు ఉద్యమాలు, హేతువాద ఉద్యమాలు, కులవ్యతిరేక నాస్తిక ఉద్యమాలవల్లనే రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలవారికి ప్రత్యేక ప్రతిపత్తి, పరిరక్షణ జరిగింది.

ఆర్టికల్ 14 అందరికి సమాన అవకాశాలు వుండాలని నిర్దేశిస్తున్నది. చట్టం అందరికీ ఒకే రకంగా వుంటుంది. గతంలో భారతదేశంలో క్రిమినల్ లా అందరికీ ఒకే రకంగా లేదు. చేసిన నేరాన్నిబట్టిగాక కులంబట్టి శిక్ష

విధించడం జరుగుతుంది. వైదిక ధర్మాల్లో నాలుగురకాల శిక్షలు తెలియజేయటం జరిగింది. అభిశంసన, దేశ బహిష్కరణ, జరిమానా, భౌతిక దండన మొదలైనవి. శూద్రులకు మాత్రమే భౌతిక దండన విధించటం జరిగేది. అంతేగాకుండా శూద్రులకు నేరంచేసిన అంగాన్ని ఛేదించటం జరిగేది. ఈ శిక్షలన్నింటిని మనుస్మృతి, వగైరాలలో స్పష్టంగానే పేర్కొనటం జరిగింది.

ఆర్టికల్ 15, 16లలో ఉద్యోగాలు, నీటి వనరులు, హోటళ్లు, పబ్లిక్ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కుల, మత, భాషా భేదాలను పాటించకూడదు. ఉద్యోగాలకు సంబంధించి ఎటువంటి వివక్షతను చూపరాదు. ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం ఏ రూపంలోను చూపరాదు. చిత్తూరుజిల్లాలో యిది ఎక్కువగా వున్నట్లు మా పౌరహక్కుల సంఘ కార్యకర్తల సర్వేలో తేలింది. చిత్తూరులో దాదాపు 20 గుడులలో హరిజనుల, మాల, మాదిగల ప్రవేశాన్ని నిరాకరిస్తున్నారు. పంచములుగా పిలువబడుతున్న హరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక షెడ్యూల్‌ను ఏర్పాటు చేయటం, రాష్ట్రపతి పరిరక్షణ, ప్రత్యేక కమీషనర్ ఏర్పాటు యిలా సౌలభ్యాలు పొందుపరచటం జరిగింది. కాని వెనుకబడిన తరగతుల కులాలవారికి ఈ అవకాశం రాజ్యాంగంలో లేదు.

కుల వ్యతిరేక పోరాటాలు, కుల వివక్షణ వ్యతిరేక పోరాటాలు ఎంతవరకు ఏ మేరకు జరిగాయో ఆ మేరకు మాత్రమే రాజ్యాంగంలో షెడ్యూల్డు కులాలవారికి రక్షణ కల్పించటం జరిగింది. వెనుకబడిన కులాల రక్షణకోసం ఈ ఉద్యమాలు మరింత ముందుకెళ్తేగాని, రాజ్యాంగంలో వారికికూడా ప్రత్యేక సౌకర్యాలను పొందుపరచటం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్‌లాంటి సంఘాలుకూడా వెనుకబడిన కులాల పరిరక్షణకోసం రాజ్యాంగ సవరణ చేయటానికి ఆందోళన చేయవలసి వుంది.

రిజర్వేషన్లు భారతదేశంలోనేగాకుండా యితర దేశాలలోకూడా ఏదో ఒక రూపంలో అమలు జరుగుతున్నాయి. తరతరాలుగా అణచివేయబడి వంటింటికి పరిమితం చేయబడిన స్త్రీలు ఒక స్థాయికి ఎదిగేంతవరకు స్త్రీలకు రిజర్వేషన్లు అవసరమవుతాయి. అలాగే అమెరికాలో నల్లవారికి ప్రభుత్వరంగంలోను, ప్రయివేటు రంగంలోనుకూడా ఏదో ఒక రూపంలో రిజర్వేషన్లు వున్నాయి. అమెరికా రాజ్యాంగంలో "మనుషులందరూ సమానంగానే పుట్టారు" అని రాసారుగనుక నల్లవారికి రిజర్వేషన్లు కల్పించటం రాజ్యాంగ వ్యతిరేకమని అమెరికా సుప్రీంకోర్టులో తెల్లవారే కేసువేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు చాలా చక్కగా యిచ్చింది. "అందరు మానవులు సమానమంటే-అది ఒక ఆదర్శం, దీనిని మనం వాస్తవం చేయాలి. దానికోసం రిజర్వేషన్లు వుండా"లని తీర్పు చెప్పింది. 1953లో మద్రాసు హైకోర్టులో చంపకం దొరైరాజన్ అనే బ్రాహ్మణ స్త్రీ కేసు వేయటం జరిగింది. ఆర్టికల్ 15, 16లలో కుల వ్యవస్థ పాటించరాదని చెప్పారు. రిజర్వేషన్లు కల్పించటం దీనికి వ్యతిరేకం అని భావించి కోర్టు రిజర్వేషన్లను రద్దుచేయటం జరిగింది. అప్పుడు పార్లమెంట్‌లో మొదటిసారిగా రాజ్యాంగ సవరణను చేయటం జరిగింది. ఆర్టికల్ 15 లోని క్లాజ్ 4 లో సవరణను చేయటం జరిగింది. "సామాజిక విద్యారంగాలలో వెనుకబడిన వర్గాలకు కల్పించిన సౌకర్యంపై అధికరణకు వ్యతిరేకం కాజాలదు"అని సవరణ చేయటం జరిగింది. ఇటువంటి సవరణలన్నీ ప్రజా ఉద్యమాల బలంనుండి వస్తాయి. షెడ్యూల్డ్ కులాలవారికి అంబేద్కర్ వలన, వారు సంఘటితమయి వుండటంవలన రిజర్వేషన్లు లభించాయి.

అయితే మన రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాలను పేర్కొనటం జరిగింది. అలాగాకుండా ప్రత్యేకంగా వెనుకబడిన కులాలను కూడా పేర్కొనటం జరగాలి. మన వేదాలలోకూడా పేదవారు కత్తిపట్టరాదు, ఉద్యోగాలు చేయరాదు. పౌరోహిత్యం చేయరాదు అని గాకుండా ఫలానా కులంవాళ్లు ఫలానా పనులు చేయరాదు అని మాత్రమే ఆంక్షలు విధించటం జరిగింది. వెనుకబడిన వర్గం అంటే ఎవరు అనేదానికి కులము మరియు తెగ మాత్రమేనని అంబేద్కర్ అంటాడు. కోర్టులలో ఈ విషయమై రెండే రెంటు అంశాలమీద వాద ప్రతివాదనలు జరుగుతున్నాయి. ఒకటి - సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలంటే కులాలుగాదు. రాజ్యాంగ సవరణ చేసేటప్పుడు కూడా ఆర్టికల్ 15లో క్లాజ్ 4లోకూడా వర్గాలకు బదులుగా కులాలని పేర్కొనలేదు. ఉద్యమాల బలం ఆనాడు లేదుగనుక రాయలేదు. వర్గాలను ఆర్థిక ప్రాతిపదిక మీదనే విభజించాలి గనుక ఆర్థిక స్థితిగతులనుబట్టే రిజర్వేషన్లు వుండాలి. రెండవది-మొత్తం రిజర్వేషన్లు 50 శాతం కంటే మించరాదు. అలాగే రిజర్వేషన్లు సౌకర్యం ఒక తరంవారు పొందితే తర్వాత తరంవారు రిజర్వేషన్ సౌకర్యం పొందటానికి వీలులేదు. అలాగే అప్పటినుండి యిప్పటివరకు యింతకాలం యివ్వనవసరంలేదు. ఈ కేసులలో గజేంద్ర ఘట్కర్ నుండి చిన్నపరెడ్డి, కృష్ణయ్యర్‌లవరకు తీర్పులు యిస్తూనే వున్నారు. వీటిల్లో చిన్నపరెడ్డి చెప్పిన తీర్పు చాలా చక్కగా వుంది.

అయితే ఈ అంశాలమీద రాజ్యాంగబద్ధమైన వివరణ న్యాయమూర్తులు యివ్వలేకపోతున్నారు. కానీ సామాజికపరంగా ఆలోచిస్తే స్పష్టంగా అర్థమవుతుంది. ఈ సమాజంలో సామాజికంగా కుల వ్యవస్థ ఉన్నంతకాలం, వివక్షత కొనసాగినంతవరకు రిజర్వేషన్లు కల్పించాలి, కొనసాగించాలి. కొంతమంది రిజర్వేషన్లు యింతకాలం ఎందుకు కొనసాగాలి అని ప్రశ్నిస్తున్నారు. కాని కుల వ్యవస్థ ఎందుకు పోలేదని మాత్రం ప్రశ్నించటంలేదు. ఆలోచించటంలేదు. ఏ ప్రాతిపదికన తరాలతరబడి, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అణచివేయబడ్డారో, నీచంగా చూడబడ్డారో ఆ కుల ప్రాతిపదికమీదనే రిజర్వేషన్లు కల్పించాలి. ఆర్థిక ప్రాతిపదికమీదగాదు. వెనుకబాటుతనం ఎంతుంటే అంతగా రిజర్వేషన్లు కల్పించాలి. పేదరికం 60 శాతం, నిరక్షరాస్యత 55 శాతం, పౌష్టికాహార లోపం 70 శాతం, గ్రామాలలో కనీస సౌకర్యాలలేమి 80 శాతం యిలాగ వుంటే రిజర్వేషన్లు మాత్రం 50 శాతం మాత్రమే కల్పించాలిన ఏ ప్రాతిపదికన వారు సూచిస్తున్నారు? 1963లో బాలాజీ వెర్సెస్ మైసూరు కేసులో గజేంద్ర ఘట్కర్ తీర్పుచెపుతూ రిజర్వేషన్లు గరిష్ట పరిమాణంలో ఎంతుండాలి అనే నిష్పత్తిని నిర్ణయించే అధికారం కోర్టులకు లేదంటారు. అది పార్లమెంటు మాత్రమే నిర్ణయించాలన్నారు. అయితే తన ఆత్రుతను అణచుకోలేక రిజర్వేషన్ల గరిష్టపరిమాణం నిష్పత్తి 50 శాతం కంటే ఎక్కువ వుండకుండా వుంటే బాగుంటుందని చెప్పారు. తనకు ఎటువంటి అధికారం లేకపోయినప్పటికిని తీర్పు చెప్పటంలో తన అభిప్రాయాలను చొప్పించటానికి డొంకతిరుగుడుగా చెప్పారు. తర్వాత 22 సంవత్సరాలకు వసంతం వెర్సెస్ కర్నాటక కేసు విషయంలో జస్టిస్ చిన్నపరెడ్డి తీర్పుచెపుతూ చాలా చక్కగా స్పష్టంగా చెప్పారు. రిజర్వేషన్లు వుండాలా, అవసరం లేదా అనే విషయంలో మాత్రమే రాజ్యాంగబద్ధ వివరణను కోర్టులు యివ్వగలవుగానీ ఎంత రిజర్వేషన్ వుండాలనే విషయాన్ని చెప్పటానికి కోర్టులకు అధికారం ఎవరు యిచ్చారు? ఎక్కడనుండి వచ్చిందని ప్రశ్నించారు. ఆ అధికారం పార్లమెంటుకు మాత్రమే వుందని స్పష్టపరిచారు. కనుక పార్లమెంటరీ పార్టీలన్నీకూడా రిజర్వేషన్లు వుండాలని, కొనసాగాలని అంగీకరిస్తున్నారు గనుక రాజ్యాంగ సవరణ తీసుకురావటానికి ప్రయత్నించాలి. ఆర్టికల్ 15లో క్లాజు 4లో వర్గాలకు బదులుగా కులాలని పెట్టటానికి ప్రయత్నించాలి. రిజర్వేషన్లు ఎంతుండాలి అనే దానిపై కోర్టులో అస్పష్టంగా చర్చలు జరుగుతున్నాయి. గనుక టి.డి.పి., సి.పి.ఐ., సి.పి.ఎం., కాంగి, బి.జె.పి., జనతాదళ్ వీటన్నింటిపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణకోసం కృషిచేయాలి. అయితే యిది ప్రజా ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుంది.

ప్రజాస్వామ్యం, ప్రజాస్వామిక విలువలు దేశంలో బలపడాలంటే, ఎటువంటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు వివక్షతలు లేని సమాజం కావాలంటే ముందు కుల వ్యవస్థ రద్దుకావాలని అంబేద్కర్ చెప్పారు. సోషలిజం కావాలన్నా, ప్రజాస్వామ్యం కావాలన్నా ముందు కులం పోవాలి, లేకపోతే దేశమేలేదని చెప్పారు అంబేద్కర్. గ్రామాలలో పోలీసులు దాడి చేసినపుడు పౌరహక్కులసంఘం వాళ్ళు జరిపే విచారణలో-పోలీసులు

శుభాకాంక్షలతో...

గోల్డ్ మెడలిస్టులచే నిర్వహించబడుచున్న సంస్థ

## టాగూర్ రెసిడెన్షియల్ స్కూల్

**చుట్టుగుంట, విజయవాడ -4**

ఎల్.కె.జి. నుండి 10వ క్లాసు వరకు
(ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో)బోధన

1987 నుండి 100% ఫలితాలందిస్తున్న సంస్థ
బాలబాలికలకు విడివిడిగా హాస్టలు వసతి

**క్లాసులు ప్రారంభం : 4-6-91**

వివరాలకు : డా॥ జె.సి.ఎస్.రావు
ఎమ్.ఎస్‌సి., పిహెచ్.డి.
డైరక్టర్


పదిమందిని కొట్టారని తెలుస్తుంది. కానీ గ్రామంలోకి వెళ్ళి అడిగితే మా వాళ్ళను యిద్దర్నే కొట్టారని చెప్తారు. మరి పదిమందిని కొట్టినట్లు తెలిసిందని అడిగితే మా వాళ్ళను యిద్దర్నే కొట్టారని మిగతావళ్ళ సంగతి మాకు తెలియదని చెప్తారు. మన వాళ్లయితేనే పట్టించుకుంటారు. వేరేకులం వాళ్లు అయితే పట్టించుకోరు. మన కులం అయితేనే సొంతం చేసుకుంటారు. యిటువంటి కులతత్వం గ్రామాలలోనే, నిరక్షరాస్యులలోనే ఉందని అనుకోనవసరం లేదు. చదువుకున్న వారిలో, నగరాలలో, పట్టణాలలో కూడా సాధారణ విషయమే. ఉదాహరణకు ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అవినీతికి, కులాభిమానానికి దిగజారితే, తన వాళ్ళలో ఉన్నత పదవులను భర్తీ చేస్తుంటే-దానికి వ్యతిరేకంగా అన్ని వర్గాల వారు కలిసి ఆందోళన చేయాలి. కానీ అఖిల బ్రాహ్మణ కులాభివృద్ధి సంఘం పేరిట ఒక సోషియాలజీ ప్రొఫెసర్ కరపత్రంవేసి పంచటం జరిగింది. ద్విజాలకు ఉస్మానియా యూనివర్శిటీలో అన్యాయం జరిగిందని గోలపెట్టారు.

కులంపేరిటనే రిజర్వేషన్లు ఎందుకు వుండాలి అనే వాదనను చాలామంది తీసుకువస్తున్నారు. కులం అన్నిచోట్ల వుంది. కళాశాలల్లో కార్యాలయాల్లో, కోర్టులలో, హైకోర్టులో ప్రతిచోటా వుంది. కాని కులం ఎక్కడవుంది అని అడుగుతారు.

పేదబ్రాహ్మణుడు పేదమాదిగవానితో సమానమని అనుకోడు. అగ్రకులాల పేదవాళ్ళ విషయంలో 'మనవాళ్లు' అనేది పనిచేస్తుంది. వారికి అదనంగా అది వెనులుబాటుగా పనిచేస్తుంది. అది ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్ల రూపంలో వుంది.

ప్రతిభ, సామర్థ్యం అంటారు? ఇవి ఎక్కడున్నాయి? ఏ విషయంలో అమలుచేస్తున్నారు. ఉద్యోగాల విషయంలో డబ్బులు, లంచాలు, రికమండేషన్లు యివన్నీ ఓపెన్ కాంపిటేషన్ లో పనిచేయటంలేదా? అసలు ఉద్యోగానికి ముందే వీటివలన రిజర్వు చేయబడటంలేదా? ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్లు కల్పిస్తే ప్రతిభ నాశనం అవుతుందా? అలాగే రిజర్వేషన్లు రెండు తరాలవరకు కల్పిస్తేచాలు అంటారు. ఆస్తిపరుడు తన ఆస్తిని ఎవరికి యిస్తాడు? వంశపారంపర్యంగా యివ్వటంలేదా? రెండు తరాలవారు అనుభవించారు గనుక అది తీసేనుకుంటున్నారా? పాల్కీవాలా, కె.కె.వేణుగోపాల్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వాదిస్తున్నారు. వారి నెలసరి ఆదాయం కోట్ల రూపాయలుంటుంది. వారి తర్వాత వారి ప్రాక్టీసు ఎవరికి చెందుతుంది? ఢిల్లీ యూనివర్శిటీలో ఫస్టుక్లాసులో పాసయ్యిన రా గ్రాడ్యుయేట్ కిస్తారా? ఆస్తిని రిజర్వేషన్ గా వంశపారంపర్యంగా కొనసాగిస్తున్నారు. పరపతి, హోదా వంశపారంపర్యంగా వస్తున్నాయి. అలాగే బ్రాహ్మణులకు, అగ్రకులాలవారికి వైద్యవైజ్ఞానిక సంస్కృతి వుంటుంది. అది తర్వాతవారికి చెందుతున్నది.

'చదువంటే ప్రతిభే, ప్రతిభ అంటే మార్కులు ఎక్కువ రావటం కంఠస్థంచేసి పాఠ్యపుస్తకాల్లోనివి బట్టీవట్టడం'అని చాలామంది అనుకుంటుంటారు. రిజర్వేషన్ వ్యతిరేకుల వారి వాదన ప్రధానంగా దీనిమీదే వుంటున్నది.

అసలు విద్య అంటే ఏమిటి? ఎవరిదీ విద్య? ప్రబంధాలు, పురాణాలు కావ్యాలు, వేదాలలోనిదా? నెహ్రూగారి గురించి, ఎలిజబెత్ రాణి గురించి లింకన్ గురించి - యిదా విద్య?

మొదటినుండి వారి కుటుంబ వాతావరణంలో పరిచయమున్న పుస్తకాలలోనిదే విద్య. ఈ విద్యలో సహజంగా వారు ముందుంటారు. పశువులను మేపడం, దున్నటం, కుప్పనూర్పటం, సాగుచేయటం మొదలైనవాటిని చదువులో పెట్టండి. ఈ విద్యలో ఎవరికి ఎక్కువ మార్కులు వస్తాయో చూడండి.

మన సమాజంలో విద్యకు, విజ్ఞానంకు చాలా అప్రజాస్వామికమైన నిర్వచనాలు వున్నాయి. సామాజిక ఉత్పత్తి క్రమంలో ప్రజల దైనందిన జీవితంలోని అనుభవాలే విద్య. ఋతుపవనాల గురించి చెప్పాలంటే ఏయే పంటలు ఏయే కాలాల్లో పండిస్తారో అక్కడినుండి మొదలుపెట్టి చెప్పాలి. అలాగే పండించే పంటలు, సాగుచేసే విధానం, పంటలకు వచ్చే తెగుళ్లు అచ్చటనుండి మొదలుపెట్టి వ్యవసాయ రసాయనశాస్త్రం చెప్పాలి. ప్రజల ఉత్పత్తిక్రమంలో అలవర్చుకున్నదే నిజమైన విద్య. కానీ దీన్ని మాత్రం విద్యగా పరిగణించరు. గతంలో వేదాల్లో, పురాణాల్లో, కావ్యాల్లో వు విషయాలే విద్యగా భావించి ఎలా చెప్పేవారో అలాగే ఈనాడు లైబ్రరీల్లో విద్య, అమెరికాలోదే విద్య, దిగుమతి అయ్యే పుస్తకాల్లోనిదే విద్య అ భావిస్తున్నారు. కాలం మారినా తాత్విక పునాది ఒక్కటే. అన్ని అవకాశా వుండి, అందుబాటులో వుండి ఒక సాంస్కృతిక వాతావరణం వు చదువుకున్న విద్యార్థులతోపాటు అణగారిపోయిన పిల్లలను పోటీ పడమంటే అది అన్యాయం, దుర్మార్గం. ఒక విషయాన్ని పరిశీలించేటప్పుడు అ కోణాలనుండి చూడాలి.

సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాల్లో బి.సి.లకు రిజర్వేషన్లు లే ఎస్.సి., ఎస్.టి.లకు వుంది. వాస్తవంగా ఎస్.సి., ఎస్.టి.లకంటే బి.సి ఎక్కువ. కానీ వారికి రిజర్వేషన్లు లేని కారణంగా మొత్తం కేంద్ర ప్రభు ఉద్యోగాల్లో ఎస్.సి., ఎస్.టి.లకంటే బి.సి.లు తక్కువ.

వీటన్నింటికి వ్యతిరేకంగా పోరాటాలు సాగాలి. వ్యవస్థ మార్పుకో సాగే పోరాటంలో భాగంగా ఒకానొక పోరాటంగా కుల వ్యవస్థకు వ్యతిరేక ఉద్యమించాలి. కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు వుండాలి. ఆర్థికంగా వెనుకబ అగ్రకులాలవారికి కొంతశాతం రిజర్వేషన్లు కల్పించాలి. అసలు రిజర్వే వుండనవసరం లేదనటం, రిజర్వేషన్ వ్యతిరేక పోరాటాలు, ఆందోళన చేయటం, కొనసాగించటం సరియైనదిగాదు. అన్యాయం, దుర్మార్గమవుతు